RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 45 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 19 నవంబర్ 2024

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

## శాంతిభద్రతలపై చర్చ

# వైసీపీ వాకౌట్

- వైసీపీ తీరుపై హోం మంత్రి అనిత సెటైర్లు
- దిశ చట్టంపై అనిత, బొత్స మధ్య వాగ్వాదం
- వైసీపీ హయాంలో మహిళలపై దారుణాలు
- నిర్భయ చట్టాన్ని వదిలేసి దిశ చట్టం తీసుకొచ్చారు
- సమాధానాలు చెప్పే ధైర్యం లేక పారిపోయారు
- వైసీపీ సభ్యులపై మండిపడ్డ హోం మంత్రి అనిత



అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :

ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు మండలి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సోమవారం మండలి సమావేశం చైర్మన్ మోషెన్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతలపై వాడీవేడి చర్చ జరిగింది. వైసీపీ ఎమ్మెల్సీ వరదు కల్యాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు, ఘోరాలు పెరిగిపోయాయని, ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు, హత్యల సంఖ్య పెరిగిందని ఆరోపించారు. వీటిని అరికట్టడంతో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతలు ఘోరంగా విఫలం అయ్యిందని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేయగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అసహనం వ్యక్తం చేశారు. అత్యాచార ఘటనను రాజకీయం చేయొద్దని కోరారు. దమ్ము, ధైర్యముంటే వైసీపీ పాలనలో తీసుకొచ్చిన దిశ చట్టం వల్ల ఎలాంటి మేలు జరుగలేదని, పైగా నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు.

మిగతాది 2లో...

## వివేకా హత్య కేసు కదలిక..

### పీఏ కృష్ణారెడ్డిని విచారించిన పోలీసులు



అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి : : వైఎస్ వివేకానంద హత్య కేసు కదలిక మొదలైందా? వివేకా పీఏ నుంచి ఏ విధమైన సమాచారం సేకరించారు? ఈ విషయంలో సమాచారం సేకరించారు? కేసుకు సంబంధించా? లేక గతంలో ఫిర్యాదు చేసిన కేసులకు సంబంధించినవా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. వైఎస్ వివేకా కేసు ఎంత వరకు వచ్చింది. రేపో మాపో సీబీఐ రంగంలోకి దిగుతున్నట్లు సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి నమోదైన కేసులపై ఫోకస్ పెట్టింది కూటమి సర్కార్. ఇందులో భాగంగా సోమవారం ఉదయం వివేకానందరెడ్డి పీఏ కృష్ణారెడ్డిని పోలీసులు విచారించారు. ఆయన నుంచి కీలక సమాచారం తీసుకున్నారు. ఇంతకీ ఏ విషయంలో విచారణ చేపడుతున్నారు పోలీసులు. రెండేళ్ల కిందట వివేకా కూతురు, ఆమె భర్త రాజశేఖర్, అప్పటి సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌పై న్యాయస్థానంలో ఫిర్యాదు చేశాడు పీఏ కృష్ణారెడ్డి. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో ముగ్గురు కానిస్టేబుళ్లపై కేసులు నమోదు అయ్యాయి. దీనికి సంబంధించి పీఏ కృష్ణారెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. న్యాయవాదుల సమక్షంలో ఆయన స్టేట్మెంట్‌ని రికార్డు చేశారు పోలీసులు. పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో ఆయన వాంగ్మూలం తీసుకున్నారు. ఆనాడు కృష్ణారెడ్డి ఫిర్యాదులో ఏం పేర్కొన్నారు? వివేకా హత్య కేసులో కొందరు తనను బెదిరిస్తున్నారని పులివెందుల న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. అప్పటి సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్, వివేకా కూతురు సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి కూడా తనపై ఒత్తిడి తెచ్చారన్నది ఆయన మాట. ముఖ్యంగా సీబీఐ అధికారులు ఏం చెబితే అదే చెయ్యాలని తనను బెదిరించారని అందులో ప్రస్తావించారాయన.

## ఏడు బిల్లులకు అసెంబ్లీ ఆమోదముద్ర

### ఏపీ మున్సిపల్ సవరణ బిల్లుకు ఆమోదం
### పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం
### ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లుకు ఆమోదం




అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :

ఏడు కీలక బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు - 2024, ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు - 2024, హెల్త్ యూనివర్శిటీ సవరణ బిల్లు - 2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు - 2024, ఆయుర్వేదిక్ హోమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ చట్ట సవరణ, ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లు - 2024లను అసెంబ్లీ ఆమోదించింది. ఏపీ సహకార సంఘం సవరణ బిల్లు - 2024, ఎంత మంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా నిబంధనలు మారుస్తూ తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీ సమావేశాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు రేపటికి వాయిదా వేశారు.

## జగనన్న కాలనీలపై పూర్తి స్థాయిలో విచారణ

- తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై
- చర్యలు తీసుకోండి: అయ్యన్నపాత్రుడు
- జగనన్న కాలనీలపై అసెంబ్లీలో చర్చ
- అధికారులు ఇస్తున్న నివేదికలకు,

వాస్తవాలకు మధ్య తేడా ఉందన్న అయ్యన్న



అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :


ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగనన్న కాలనీల గురించి మాట్లాడుతూ... అధికారులు ఇస్తున్న నివేదికలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య చాలా తేడా ఉందని ఆయన అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక అధికారిపై చర్యలు తీసుకుంటే మిగిలిన అధికారులు అలా చేయరని అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చే పద్ధతులను అధికారులు వెంటనే మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీకి తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకుంటే... మిగిలిన అధికారులు సెట్ అవుతారని చెప్పారు. జగనన్న కాలనీలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... జగనన్న కాలనీలపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని తెలిపారు. జగనన్న కాలనీలపై శాఖాపరమైన విచారణతో పాటు విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని చెప్పారు.

## ఇకపై ఎంతమంది పిల్లలున్నా పోటీకి అర్హులే..




అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :

పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ నిబంధనలు మారుస్తూ ఏపీ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎంతమంది పిల్లలున్నా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హులేనని.. జనాభా వృద్ధిరేటు పెంపులో భాగంగా ఏపీ మున్సిపల్ శాసనాల సవరణ బిల్లులకు ఆమోదం తెలిపింది. పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ నిబంధనలు మారుస్తూ చట్ట సవరణ చేసింది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాసనాల సవరణ బిల్లు 2024 కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బిల్లు ఆమోదం కోసం మంత్రి నారాయణ సభలో ప్రతిపాదించారు. జనాభా వృద్ధి రేటు పెంపుదలలో భాగంగానే చట్టంలో మార్పులు తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి ఆమోదం తర్వాత జీవో జారీ చేయగానే కొత్త నిబంధన అమల్లోకి రానుంది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువమంది సంతానం ఉంటే పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హత అనే నిబంధన ఉన్న సంగతి తెలిసిందే.




## పోలీసుల విచారణకు హాజరుకావాల్సిందే

### ఆర్జీవీకి హైకోర్టు షాక్ ..

ఆయనపై పెట్టిన కేసులు కొట్టివేసేందుకు నో

అరెస్ట్ భయం ఉంటే ముందస్తు పిటిషన్ వేయాలని సూచన

2లో

# శ్రీవాణి ట్రస్ట్ రద్దు


- టిటిడి బోర్డు సంచనలన నిర్ణయం
- పర్యాటక శాఖ ద్వారా దర్శనం టిక్కెట్లు కూడా రద్దు
- ప్రతినెలా మంగళవారం తిరుపతి స్థానికులకు ధర్శనం
- తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా నిషేధం
- ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఖాతాల ఉపసంహరణ
- టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల సరెండర్
- ప్రసాదాల్లో నెయ్యి నాణ్యత పర్యవేక్షణకు కమిటీ
- వివరాలు వెల్లడించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



తిరుమల,నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :

టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. పర్యాటకం ద్వారా దర్శన టికెట్లను కేటాయించే పద్దతిని కూడా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకించింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తితిదే నిర్ణయించింది. తితిదేలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ మేరకు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా2లో...

## పోసాని కృష్ణమురళీపై ఏపీ సీఐడీ కేసు నమోదు



2లో

# పోలీసుల విచారణకు హాజరుకావాల్సిందే

అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :
ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ వర్మ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. కేసు వివరాల్లోకి వెళ్తే గత ఎన్నికలకు ముందు 'వ్యూహం' చిత్రాన్ని రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను కించపరిచేలా వర్మ సోషల్ మీడియాలో ఎన్నో పోస్టులు పెట్టారు. సినిమాలో సైతం వీరిని కించపరిచే పలు సన్నివేశాలు ఉన్నాయి. ఈ క్రమంలో వర్మపై ఉమ్మడి ప్రకాశం జిల్లా మద్దిపాడుకు చెందిన టీడీపీ నేత రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు వర్మపై పోలీసులు కేసు నమోదు చేశారు. తమ విచారణకు హాజరుకావాలంటూ హైదరాబాద్ లో ఉన్న వర్మకు ఏపీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నోటీసుల ప్రకారం రేపు పోలీసు విచారణకు వర్మ హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్ నుంచి తనకు రక్షణ కల్పించాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఆయన పిటిషన్ ను ఈరోజు హైకోర్టు విచారించింది. అరెస్ట్ నుంచి తాము రక్షించలేమని వర్మ న్యాయవాదికి కోర్టు స్పష్టం చేసింది. ఏదైనా ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని సూచించింది. రేపటి పోలీసు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

## వైసీపీ వాకౌట్

(మొదటి పేజీ తరువాయి)
దమ్ము, ధైర్యం అనే పదాలు వాడినందుకు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టగా చివరికి అనిత క్షమాపణలు చెప్పారు. దిశ యాప్‌ను , దిశ పోలీస్‌స్టేషన్లను కొనసాగిస్తారా లేదా అంటూ వైసీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హోంమంత్రి అనిత స్పందిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దిశ చట్టాన్ని, పోలీస్‌స్టేషన్లను ఎత్తివేశామని వెల్లడించారు. గతంలో కంటే నేడు రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గాయని పేర్కొన్నారు.

# శ్రీ భక్త కనకదాస చిత్రపటానికి ఘన నివాళులు

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 18:
కన్నడ రచయితగా, సంగీత విద్వాంసునిగా శ్రీ భక్త కనకదాస గుర్తింపు తెచ్చుకుని తన కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేశారని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవ సందర్భంగా శ్రీ భక్త కనకదాసు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, పట్టణ కురవ సంఘ నాయకులు సతీష్ శంకర్, విజయ్ కుమార్, బి. శివప్రసాద్, సుంకా నాగరాజు తదితరులు పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. శ్రీ భక్త కనకదాసు కన్నడ రచయితగా, సంగీత విద్వాంసులుగా కురువ కులానికి వన్నె తీసుకురావడంతో పాటు తన కీర్తనల ద్వారా ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేసి మంచి మార్గాన నడిచేందుకు కృషి చేశారన్నారు. కురవ సంఘ నాయకులు శ్రీ భక్త కనకదాస ఉత్సవాలు వాడవాడలా జరపాలని కోరారని... ఈ మేరకు భవిష్యత్తులో నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు కురువ సంఘ నాయకులు శ్రీ భక్త కనకదాస గురించి అనేక విషయాలు వెల్లడించారు.

# పోసాని కృష్ణమురళీపై ఏపీ సీఐడీ కేసు నమోదు



అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :
టాలీవుడ్ సీనియర్ నటుడు, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు, మాజీ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళిపై సీఐడీ కేసు నమోదైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ సీఐడీకి ఫిర్యాదు చేశారు.
దీంతో పోసానిపై ఈనెల 9న కేసు నమోదు అయినట్లు సమాచారం. బీఎన్ఎస్ 2003 యాక్ట్ ప్రకారం.. 111, 196, 353, 299, 341, 336 (3) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.

# శ్రీవాణి ట్రస్ట్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)
శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. శ్రీనివాస సేతు పైవంతెన కు గరుడ వారధిగా నామకరణం చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్ యార్డు లోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామి అన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుంటామని కూడా తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదలాయిస్తామని, శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిం చినట్లు వెల్లడించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు.
తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్లు బి.ఆర్. నాయుడు వెల్లడించారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడడంపై నిషేధం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామివారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.



అన్నదానంలో నూతనంగా మరో ప్రసాదాన్ని భక్తులకు వడ్డించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఉద్యోగులకు ఇస్తున్న బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ.14 వేల నుంచి రూ.15,400లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. వైసీపీ హయాంలో శారద పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ స్థలంలో పీఠం నిర్మించిన బిల్డింగ్‌ని కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. టూరిజం శాఖకు కేటాయిస్తున్న 4 వేల ఎస్ఈడీ టిక్కెట్లు రద్దు చేస్తూ టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

# రాయలసీమ ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఆపండి..!

### -వట్టి మాటలు కట్టిపెట్టి రాయలసీమ సమగ్రాభివృద్ధిపై కార్యాచరణ చేపట్టండి.

ఆంధ్ర ప్రదేశ్ నుండి అలా నవంబర్ 18:
రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం" ను సోమవారం నాడు రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయం, నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. లాయర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ..
నిజాం నవాబు ఆంగ్లేయులకు వదిలివేసిన ప్రాంతాన్ని సీడెడ్ జిల్లాలుగా (వదలివేయబడిన / దత్త మండలాలు) పరిగణించిన విషయాన్ని గుర్తు చేసారు. సీడెడ్ అన్న పేరుతో ఒక ప్రాంత ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి పిలవడం ఏ మాత్రం సబబు కాదని చిలుకూరి నారాయణరావు, రాయలసీమ నాయకులు భావించడాన్ని గుర్తుచేసారు. ఆంధ్ర మహాసభలలో భాగంగా నవంబర్ 18, 1928 న నంద్యాలలో జరిగిన దత్తమండల సమావేశలో "రాయలసీమ" నామకరణం జరిన తీరును వివరించారు.
దాస్య భావనికి సాంకేతికంగా ఉన్న జిల్లాలకు ఆత్మగౌరవ సూచికగా "రాయలసీమ నామకరణం" జరిగి నేటికి 96 సంవత్సరాలైనా, రాయలసీమ



ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రభుత్వ చర్యలు నేటికి కొనసాగుతుండటాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. రాయలసీమలో ఏర్పాటుచేసిన కార్యాలయాల తరలింపును తక్షణమే ఆపాలని, రాయలసీమలో హైకోర్టు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని, కృష్ణా తుంగభద్ర, పెన్నా నదులు, రాయలసీమలోని వాగుల, వంకల నీటి సంరక్షణకు సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు కేటాయించాలని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు తదితర నిర్మాణాలను చేపట్టాలని, నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్ ను తక్షణమే తరలించి రాయలసీమ గౌరవ ప్రతీక అయిన నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం పరిరక్షణ చేపట్టాలని, శుష్క వాగ్దానాలతో రాయలసీమను మభ్యపరిచే కార్యక్రమాలుకు అంతం పలకాలని సమావేశం డిమాండ్ చేసింది. రాయలసీమ ఆత్మగౌరవానికి విఘాతం కలిగించే ప్రభుత్వ చర్యలను నిలువరించడంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు క్రియాశీలక పాత్ర వహించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, మాజీ సర్పంచ్ రామగోపాల్ రెడ్డి, పట్నం రాముడు, జాతీయ బిసి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సంఘం సెక్రటరీ సంజీవరాయుడు, మహేశ్వరరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, సౌదాగర్ ఖాసీం మియా, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్ రావు, క్రిష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని సచివాలయంలో వినతి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలో 8 సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల హౌసింగ్ లోన్లు ఇవ్వాలని ఇల్లు లేని వారితో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించేందుకు 1,80,000 ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని స్థలాలు కేటాయించడం వల్ల ఇప్పటికే ఆ ప్రాంతంలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదు ఇప్పుడు వచ్చిన రాష్ట్ర హామీ ఇచ్చిన ప్రకారము పట్టణంలో నివాసయోగ్యంగా ఉండే స్థలాలలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని అన్నారు ఎందుకంటే నిర్మాణానికి అవసరమైన ముడి సరుకులు విపరీతంగా పెరిగినాయి స్టీల్ గాని ఇసుక కంకర సిమెంటు ఇలా అనేక రకమైన ముడి సరుకులు పెరగడం జరిగింది కనుక రాష్ట్ర




ప్రభుత్వము పట్టణానికి దగ్గరలోనే పేదలకు ఇంటి స్థలాలు చూపించాలని అన్నారు పేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. పట్టణములోని ముల్లన్ పేట సచివాలయం లో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఆదర్శనగర్ సచివాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. సలీం నగర్ సచివాలయంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. నందమూరి నగర్ సచివాలయంలో శాఖ కార్యదర్శి హుస్సేన్నా ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. బయటిపేట సచివాలయంలో సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శి సాల మద్దిలేటి. మద్దయ్య ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. నడిగడ్డ సచివాలయంలో శాఖ కార్యదర్శి డప్పు ఖలీల్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. చాంద్ బాడ సచివాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది వైయస్సార్ నగర్ సచివాలయంలో నాయక్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. నారాయణమ్మ చాంద్ బాషా మా భాష టెంకాయల భాష ఈశ్వర్ కళ్యాణ్ దానెల్ నాగరాజు సుబ్బరాయుడు కాశీం తోపాటు ఇల్లు లేని పేదలు 300 మంది పాల్గొనడం జరిగింది.

# ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవోలు, సర్క్యులర్లు విడుదల చేయాలని ఆశాల ధర్నా

### -ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18 :
ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, చేసుకున్న ఒప్పందం మేరకు జీవోలు, సర్కిలర్లు విడుదల చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి, డిఎంహెచ్వో వెంకటరమణ కు విన తి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి నాగమణి జి ఏరమణకుమారి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు వి. ఏసు రత్నం ఏ నాగరాజు మాట్లాడుతూ..ఎన్నికల ముందు కూటమి నాయకులు పోరాడుతున్న ఆశ కార్యకర్తల శిబిరాలు వద్దకు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆశాల సమస్యలు పరిష్కరిస్తామని జనసేన తెలుగుదేశం నాయకులు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తికావస్తున్న ఏ ఒక్క ఆశా కార్యకర్త సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. పైగా ఆరు నెలల కాలంలో నిత్యవసరాలు సరుకులు విపరీతంగా పెరిగాయని, దానికి తోడు కరెంటు చార్జీలు పెంచారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఆశలకు 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒప్పందంలో భాగంగా రిటైర్మెంట్ బెనిఫిట్ 60 వేలు జీవో విడుదల చేయాలని, సర్వీసులో చనిపోయిన ఆశ కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ వర్తింపజేస్తూ ఆదేశాలు ఇవ్వాలని, ఆన్లైన్, సర్వేల పేరుతో ఆశాలపై మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని, రికార్డు బుక్కులు ప్రభుత్వమే ఇవ్వాలని, ఆశాలకు సంబంధం లేని పనులు అప్పగిస్తున్న అధికారులపై కఠిన చర్యలు



తీసుకోవాలని, గత సంవత్సరం చేయించిన లెప్రసీ, టీబి సర్వే పారితోషకాలను తక్షణమే విడుదల చేయాలని ఆశా కార్యకర్తలకు మెడికల్ లీవులు మెటర్నిటీ లివ్వులు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలి. ఆశా కార్యకర్త చనిపోతే మట్టి ఖర్చులకు 20వేల రూపాయలు ఇవ్వాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీహెచ్ఎన్సి కమిటీ పేరుతో ఆశలను అక్రమంగా రాజకీయ పలుకుబడితో తొలగిస్తున్నారని జిల్లాలో ఏ ఒక్క ఆశ కార్యకర్తను తొలగించిన జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు అధికారుల వేధింపులు ఆపాలి ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఆరు లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి ఆశా కార్యకర్త రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని రికార్డ్స్ ప్రభుత్వమే ఇవ్వాలని ఆశా కార్యకర్తల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ను ఆశలుగా మార్పు చేసి వారికి కూడా 10,000 వేతన ఇవ్వాలని నాణ్యమైన సెల్ ఫోను 4జి సిమ్ములు ఇవ్వాలని ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు ఆశా కార్యకర్తలను సచివాలయాల దగ్గర వెల్నెస్ సెంటర్ దగ్గర కూర్చోబెట్టరాదు కూటమి ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్ జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు నంద్యాల సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు గౌస్ లక్ష్మణ్ అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ శివమ్మ శివలక్ష్మి వెంగమ్మ భారతి కృపావతి రాజేశ్వరమ్మ సువర్ణమ్మ భాగ్యమ్మ మేరీ ఆదిలక్ష్మి సుధా జయలక్ష్మి రవణమ్మ మాధవి లలితమ్మ సుశీలమ్మ స
షమీం సుబ్బలక్ష్మి సుమలత సుజాత పుష్పావతి తదితరుల నాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవం






ఆంధ్రప్రదేశ్ నంద్యాల నవంబర్ 18:
ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవం సందర్భంగా నంద్యాల ఐఎంఏ, ఉదయానంద ఆసుపత్రి చిన్న పిల్లల విభాగం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉదయానంద ఆసుపత్రి చిన్న పిల్లల విభాగంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ నయన్ బాబా, నెలలు నిండకుండా, బరువు తక్కువతో పుట్టిన శిశువులకు వైద్యం చేసి మామూలుగా ఎదుగుతున్న చిన్నారులందరినీ ఆహ్వానించి ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ నయన్ బాబా మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచంలో కోటి 40 లక్షల మంది శిశువులు నెలలు నిండకుండా బరువు తక్కువతో కొట్టడం జరుగుతోందని, ఇటువంటి వారికి ప్రత్యేకమైన వసతులతో కూడినటువంటి నియోనేటల్ ఇంటెన్సీ కేర్ యూనిట్ లో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్య బృందం ఆధ్వర్యంలో చికిత్స అందిస్తే సాధారణ పిల్లల ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. చిన్నారులకు చిన్న చిన్న ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ నాగమణి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య డాక్టర్ మణిదీప్ డాక్టర్ కృష్ణవేణి ఉదయానంద ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో సంజీవ్ నగర్ లో ఉన్న శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 12 వేరు వేరు వయస్సు విభాగాలలో జిల్లా చదరంగం జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.ఎంపికైన జట్లు డిసెంబర్ 12వ తేదీన నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారు. డిసెంబర్ 12వ తేదీ నంద్యాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో నిర్వహిస్తున్నామని జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ రామ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునిశేఖర్,టోర్నమెంట్ ఆర్గనైజర్ రాజా రమేష్ చక్రవర్తి,ఆర్బిటర్ సుజాత, మణికుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,సుబ్బు, ప్రవీణ్ కుమార్,క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
**వివిధ వయసు కేటగిరీలలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు:** నశ్రీన్ ,మోక్షజ్ఞ, చర్విక్ సింహ రెడ్డి,అనిరుద్,శాలిని, హారికా, షణ్ముఖ,నసీబ్,లక్ష్మీ శశిధర్, హర్జిత్

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి

**-విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా .**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 78 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.
ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అతారింటి వేదింపులు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్దలు మొదలగునవి ఉన్నాయి.
1). బేతంచెర్ల మండలం ముద్దారం గ్రామం హై




స్కూల్ నందు పనిచేయుచున్న బలరాముడు అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని 2,80,000/- రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినాడు అని నాకు న్యాయం చేయండని గోస్పాడు గ్రామానికి చెందిన ఎం. బాలకృష్ణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశాడు.
2). నాకు వివాహం జరిగి ఐదు నెలలు అయినది నా భర్త వేరే ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకొని అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా హింసిస్తున్నాడని నాకు న్యాయం చేయండని తుమ్మలూరు గ్రామానికి చెందిన మెర్సీ పరిమళ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3). నంద్యాల పట్టణం ఎల్ఐసి ఆఫీస్ వెనుక నివాసం ఉంటున్న బండి మనోహర్ ఏబండి బాల చిన్న రంగస్వామి అను వ్యక్తి మా అమ్మ దగ్గర 40,000/- రూపాయలు అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా డబ్బులు తిరిగి ఇవ్వకూడదనే నా ఫోన్ బ్లాక్ లిస్టులో పెట్టి మోసం చేస్తున్నాడని మాకు న్యాయం చేయండని గడివేముల మండలం చిందుకూరు గ్రామానికి చెందిన పెరుమళ్ళ. రమణయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
4). సుండిపెంట గ్రామం నందు నివసిస్తున్న విట్టల్ రావు, సంజయ్ రెడ్డి, అనిల్ కుమార్ అను వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తానని నా దగ్గర నుండి 8,21,000/- డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని నాకు న్యాయం చేయండని అదే గ్రామానికి చెందిన ఏ. విక్టర్ పాల్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## కరివేన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సహాయం అందించిన రెడ్ క్రాస్

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు నవంబర్ 18:
ఆత్మకూరు పట్టణం సమీపంలోని కరివేన గ్రామము వైఎస్ఆర్ కాలనీలో ఇటీవల భారీ అగ్ని ప్రమాదానికి గురై భారతి అన్నమ్మ కు చెందిన రెండు కుటుంబాలు సర్వము కోల్పోయిన విషయము అందరికీ తెలిసిందే,




ఆత్మకూరుకు చెందిన రెడ్ క్రాస్ సభ్యుల సమాచారం మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల స్వయంగా కరివేన వెళ్లి బాధితులతో కలిసి కాలిపోయిన గుడిసెలను పరిశీలించి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక్కో బాధిత కుటుంబానికి ఎంతో విలువైన కిచెన్ వంట సామాగ్రి కిట్టు తార్పల్లిను బెడ్ షీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు చింతలయ్య ఫిదాయతుల్లా కురుకుంద వెంకటేశ్వర్లు నగేష్ మక్బూల్ కరివేన వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.దస్తగిరి మాట్లాడుతూ తక్షణమే టార్పాలియన్ ద్వారా తాత్కాలిక నివాసం ఏర్పరచుకోవచ్చని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందని వారికి శాశ్వత సహాయం అందివరకు రాష్ట్ర కమిటీ పంపిన విలువైన వస్తువులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.బాధిత మహిళలు అన్నమ్మ భారతీలు మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అందించిన ఎంతో విలువైన ఉపయోగపడే సామాగ్రి అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వాలి.!

**-మహానంది ,బుక్కాపురం ,అభి పురం, సిపిఐ రాస్తారోకో.**






ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 18:
సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకుమహానంది మండలం. మహానంది. బుక్కాపురం.అబ్బిపురం గ్రామాలలో గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని. ఇంటి నిర్మాణానికి. ఇనుము ఇసుక ఇటికలు లాంటి సామాగ్రిని ఉచితంగా ఇవ్వాలని కోరుతూ సచివాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ప్రజలు తెచ్చిన బుక్కాపురంలో కరపత్రాలను సచివాలయం సిబ్బంది భరత్ కుమార్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ చేతులమీదుగా సచివాలయం సిబ్బందికి ఇవ్వడం జరిగింది. అలాగే అబ్బిపురం గ్రామం సచివాలయంలో సచివాలయం సిబ్బంది దివ్యకు సిబిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్ సామేలు చేతుల మీదుగా సచివాలయం సిబ్బందికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు.జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మండల కార్యదర్శి ఆర్ సామేలు. మండల సహాయ కార్యదర్శి. తుపాకుల వెంకటేశ్వర్లు. మహానంది శాఖ కార్యదర్శి. శ్రీనివాసులు. అబ్బిపురం శాఖ కార్యదర్శి. లక్ష్మయ్య. బుక్కాపురం శాఖ కార్యదర్శి. రాజేశ్వరయ్య. భాష. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టండి

**-సామూహిక మరుగుదొడ్ల పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయండి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**


ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 18:
ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల భవనాల్లో ఉన్న మరుగుదొడ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరమ్మతులు చేయించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల




స్వీకరణలో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్ల లో ఉన్న టాయిలెట్ల పై శ్రద్ధ పెట్టి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్వహణను సక్రమంగా చేపట్టి పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో మూడు ఉత్తమ మరుగుదొడ్లను ఎంపిక చేసి ఉత్తమ పారిశుద్ధ కార్మికులను గుర్తించి అవార్డులు బహూకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, తన ఆకస్మిక పర్యటనల్లో మరుగుదొడ్ల నిర్వహణను పర్యవేక్షిస్తానని ఇందుకు సంబంధించి నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా మరుగుదొడ్ల మరమ్మత్తులను, నిర్వహణను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ మరుగుదొడ్ల మరమ్మతుల కార్యాచరణ ప్రణాళికలో చేపట్టాల్సిన అంశాలపై వివరించారు.

## నూనేపల్లె బ్రిడ్జి క్రింద వ్యాపారులకు పునరావాసం కల్పించండి

**-జిల్లా కలెక్టర్ ను కోరిన మాజీ ఎమ్మెల్యే భూమా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
నంద్యాల పట్టణం నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి కింద వ్యాపారులకు ఇంకొక స్థలములో వ్యాపారము చేసుకొని ఉపాధి పొందడానికి అవకాశము కల్పించాలని జిల్లా కలెక్టర్ ను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి నీ భూమా కలిశారు.నూనె పల్లె ఓవర్ బ్రిడ్జి క్రింద కొన్నేళ్లుగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇటీవల దుకాణాలు తొలగించడంతో వ్యాపారులు రోడ్డున పడ్డారని అన్నారు.పేద వారిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గంగా నూనెపల్లి మార్కెట్టు యార్డు వద్ద కొత్తగా నిర్మించిన వాటిని కేటాయించాలని కోరారు. అలాగే లలిత నగర్ లో 60 అడుగుల రోడ్డును నలభై అడుగులు మార్చుతూ మున్సిపల్ తీర్మాన చేసిన దానిమీద కలెక్టర్ కి తెలియ చేశారు.

## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల కు కనీస వేతనం అమలు చేయాలి

**-వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, సీఐటీయూ**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:
నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు పిహెచ్సి సెంటర్లలో సిహెచ్సి సెంటర్లో పనిచేసే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి బిడ్డ ఎక్స్



ప్రెస్ డ్రైవర్ల అందరూ సీఐటీయూలో చేరడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి, ఏసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ లో పనిచేసే డ్రైవర్లతో వ్యక్తి చాకిరి చేయించుకుంటున్నారని వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఆయా ఆసుపత్రులలో వారికి రెస్టు తీసుకునేందుకు రూములు ఇవ్వాలని అలాగే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలకు భద్రత కల్పించాలని వారికి ఈనెల ఆ నెల వేతనాలు ఇవ్వాలని అన్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా కిషన్ కుమార్, ట్రెజరర్ గా శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా చంద్రమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా,రాజేంద్ర ప్రసాద్, రత్నాకర్, రామాంజనేయులు, అశోకు కుమార్, విజయ్ కుమార్, రామచంద్రుడి తోపాటు జిల్లాలో ఉన్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల అందరూ పాల్గొన్నారు.

# ఆధార్ లో పుట్టిన తేదీ మార్పుపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం

**ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇచ్చే సర్టిఫికెట్ కు ఆమోదం - నిరక్షరాస్యులు, వృద్ధులకు మేలు కలిగించేలా ఆదేశాలు**

అమరావతి నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి :
ఆధార్ కార్డ్.. సిమ్ కార్డు కొనుగోలు చేయడం మొదలు ప్రభుత్వ సంక్షేమ పథకం వరకు ఆధార్ కార్డు తప్పనిసరిగా మారింది. ఇంతటి కీలకమైన కార్డులో మార్పులు చేర్పులు చేయాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా నిరక్షరాస్యులైన వృద్ధులు పుట్టిన తేదీ నమోదులో, మార్పులు చేర్పులు చేయడానికి అవస్థ పడే పరిస్థితి నెలకొంది. వయసు నిర్ధారణ విషయంలో ప్రూఫ్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. సాధారణంగా ఆధార్ లో వయస్సు ధ్రువీకరణకు పదో తరగతి మెమో లేదా స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరి. చదువుకోని వారికి ఈ సర్టిఫికెట్లు లేక డేటాఫ్ బర్త్ లో మార్పులు చేసుకోవడం కష్టమవుతోంది.ఈ విషయం గుర్తించిన ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిరక్షరాస్యులైన వృద్ధుల ఆధార్ కార్డులో పుట్టిన తేదీలో మార్పులు చేర్పులకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇచ్చే వయస్సు ధ్రువీకరణ పత్రాలను అనుమతించాలని నిర్ణయించింది. పంచాయితీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు అందించే సర్టిఫికెట్ల మాదిరిగానే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇచ్చే పత్రాలను ప్రూఫ్ గా అంగీకరించేలా మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సర్టిఫికెట్ దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోనుంది. ప్రతీ సర్టిఫికెట్ పై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం అమలులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ లోని నిరక్షరాస్యులైన వృద్ధులకు మేలు కలగనుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ ఆధారంగానే జీతభత్యాలు.!

**-పనితీరు మెరుగుపరుచుకుని అన్ని పారామీటర్లలో నిర్దేశించిన లక్ష్యంపై దృష్టి సారించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 18:
ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ ఆధారంగానే జీతాల చెల్లింపుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ, ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలకు పారదర్శకంగా, సమర్ధవంతంగా, నిర్ణీత కాల పరిమితిలోగా సర్వీసులు అందించే నేపథ్యంలో... సంబంధిత సచివాలయ ఉద్యోగుల ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ ఆధారంగానే జీతాల చెల్లింపుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్యాండ్ మేనేజ్మెంట్, ఎన్పీసీఐ యాక్టివేషన్, అపార్ ఐడి జనరేషన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్ జియో ట్యాగింగ్ సర్వే తదితర పారామీటర్లలో వెనకబడి వున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్ పి సి ఐ అధికారిక వెబ్సైట్ లో బ్యాంకు ఖాతా ఆధార్ సీడింగ్ కు సంబంధించి జిల్లాలో 1,96,446 మంది లబ్ధిదారుల జాబితా పెండింగ్ లో ఉందని పోస్టల్ సహకారం తీసుకొని సచివాలయ పరిధిలో సంబంధిత ఫారాలు, ఆధార్ కార్డ్ని బ్యాంక్ ఖాతాతో లింక్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. హౌస్ హెూల్డ్ ఇమేజ్ జియో ట్యాగింగ్ సర్వే 35 శాతం పెండింగ్ లో వుందని తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంకా 18 వేల మంది విద్యార్థుల పుట్టిన తేదీ వివరాలను పొందుపరచాల్సి ఉందని ఇందుకు సంబంధించి పుట్టిన తేదీ సర్టిఫికెట్ల జారీకి తాసిల్దార్లు, ఆర్డీఓలు అవసరమైన డాక్యుమెంట్లు తెప్పించుకొని ధృవపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అడిగిన ప్రశ్నలకు అర్థవంతమైన సమాధానాలతో నివేదికలు అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 21న నిర్వహించే కిషోర్ వికాస బాలికల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి ట్రైనర్లు పాల్గొని తద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.
పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 సి.సి. రోడ్ల నిర్మాణ పనుల్లో భాగంగా 700 పనులు ప్రారంభించి 70 పనులు పూర్తి చేశారన్నారు. ఆళ్లగడ్డ, బేతంచెర్ల, కొలిమిగుండ్ల, నందికొట్కూరు, సంజామల మండలాలలో ఇంకా రహదారుల పనులు ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి సిబ్బంది పేలవమైన పనితీరు ప్రదర్శిస్తున్నారని జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్రమశిక్షణా చర్యలు గైకొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## 10 వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18: నంద్యాలలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు సభ్యత్వం చేసుకొని నంద్యాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల టౌన్ 10 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ నాయబ్ ఫయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫయాజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆసిఫ్ అన్వర్ , షైన్ భాష (గొల్ల) మాభాష , హారుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 1157 మందికి ఆమోదం.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 18:
హస్త కళాకారులు, చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ మేరకు జిల్లాలో నమోదు చేసుకున్న 1157 దరఖాస్తులను ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విశ్వకర్మ యోజన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్ బాబు, డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద హస్తకళ కారులు చేతివృత్తిదారులకు సులభతర రుణాలు మంజూరు చేసి నైపుణ్యం గల శిక్షణ కార్యక్రమాలు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో పరిశీలించి జిల్లా కేంద్రానికి ప్రతిపాదించిన 1157 మంది లబ్ధిదారుల దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో సునీత మరియు మదర్ తెరిసా ఒకేషనల్ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18: నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ శాప్ ఆధ్వర్యంలో నంద్యాల చెరువులో జరిగిన మొదటి కాన్యోయింగ్ %డ% కాయకింగ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో నంద్యాల లోని సునీత ఒకేషనల్ మరియు మదర్ థెరిసా ఒకేషనల్ జూనియర్ కళాశాల బాలికలు బంగారు మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోట్ మిక్స్డ్ బోట్ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. సునీత ఒకేషనల్ మరియు మదర్ థెరిసా ఒకేషనల్ జూనియర్ కళాశాల బాలికలు కె.వర్ష, జి.స్పందన, ఆర్.తబిత, విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాలు సాధించారు. మరియు ఈ ముగ్గురు కయాకింగ్ వ్యక్తిగత పడవ పోటీ విభాగంలో కాంస్య పతకాలను కూడా గెలుచుకున్నారు. నంద్యాల జిల్లా కెన్యోయింగ్ %డ% కయాకింగ్ అసోసియేషన్ సెక్రటరీ అపర్ణ (అడ్వకేట్) మరియు ఫెన్సింగ్ కోచ్ లక్ష్మణ్ మొదటి ప్రయత్నంలోనే అద్భుతంగా ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి శ్రీమతి బి.సునీత కూడా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే తొలి ప్రయత్నంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు గుర్తింపు తెచ్చిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ఇ.కిరణ్ కుమార్, నవభారత్ హుస్సేన్, ప్రిన్సిపాల్ శైలజ, ఏవో సురేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన బాల అకాడమి విద్యార్థి జీవన్ కృష్ణ

**-సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి.**

**-నంద్యాలకు,పాఠశాలకు,తల్లిదండ్రులకు, కోచ్ కు మంచిపేరు తెచ్చిన విద్యార్థి.**

**-హర్యానాలో జాతీయస్థాయి తైక్వాండో పోటీలు.**



ఆంధ్ర ప్రగతినంద్యాల నవంబర్ 18:
క్రీడల్లో నంద్యాల మరో చరిత్ర సృష్టించింది.బంగారు పతకం తో పాటు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు నంద్యాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం.నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని రవీంద్రా హైస్కూల్,బాల అకాడమి సిల్వర్ ఓక్స్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న కురువ జీవన్ కృష్ణ ఏపి 38 సబ్ జూనియర్స్ యు-25 కేటగిరిలో తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం తో పాటు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారు.చిన్నతనంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు.కార్తీక మాసం మూడవ సోమవారం ఉదయాన్నే శివయ్య మంచి శుభవార్త తెచ్చారని ఆనందాన్ని అందరితో పంచుకున్నారు.

సమాజంలో కనిపించని దేవుడు తర్వాత కనిపించే దేవుళ్ళు వైద్యులు,ఉపాధ్యాయులు అనడంలో సందేహం లేదు.పుట్టిన ప్రతి ఒక్కరికీ దేవుళ్ళు జన్మనిస్తే...పుట్టినప్పటినుంచి ఆరోగ్యం కాపాడుతున్న వైద్యులు దేవుళ్ళతో సమానం.చిన్నతనంలో వచ్చీరాని మాటలతో సమాజంలో మంచి పేరు,హెూదా కావాలంటే డబ్బు కన్నా ప్రధానమైనది విద్య మాత్రమే.ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలి అనే సంస్కారం నేరిపించేవారే గురువులు.చిన్ననాటి నుంచి చిన్నారులు అల్లరి చేస్తున్నా వారు పెద్దవారు అయ్యి మంచి విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల కంటే ఎక్కువ ఆరాటపడేది ఉపాధ్యాయులే.ఇల్లు కట్టుకోవాలంటే పునాదులు ఎంత ముఖ్యమో చిన్నతనం నుంచే ఉపాధ్యాయులు అందించే విద్యా బోధన అంతా ముఖ్యం.మంచి పాఠశాలలో చేర్పిస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని ప్రతి తల్లిదండ్రులు మంచి పాఠశాలల్లో చేర్పిస్తారు.తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగానే కుల మతాలకు అతీతంగా విద్యాబుద్దులు నేర్పిస్తున్న పాఠశాలనే ఆ తల్లిదండ్రులు ఎంచుకోవడం,చిన్న తనంలోనే ఊహించని విధంగా కుమారుడు జాతీయ స్థాయికి ఎదిగేందుకు కృషిచేసిన రవీంద్రా పాఠశాల యాజమాన్యానికి విద్యార్థి తల్లి దండ్రులు సూర్య ప్రకాష్,సంధ్యా రాణీలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.రవీంద్రా పాఠశాల యాజమాన్యం రవీంద్రనాథ్, మాధవీ లత లు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవితవ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే విద్య తో పాటు సమాజంపై అవగాహన అవసరమని తెలుసుకున్నారు.చిన్నతనంలో ఉన్న పిల్లలకు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు, ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల పోలీసుల త్యాగాలు,రాజకీయ నాయకులు,వైద్యులు, ఇంజనీయర్స్, వివిధ శాఖలు,వ్యాపారాలు, పండుగలు ఇలా ఎన్నో రకాల యాక్టివిటీస్ ఖర్చుకు వెనకాడకుండా కళ్ళకు కట్టినట్టు విద్యార్థులకు చూపెట్టడంతో విద్యార్థులు ఆసక్తిగా అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు.విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని గ్రహించారు.పాఠశాలలో కొంత సమయం క్రీడలకు కేటాయించారు.విద్యార్థులకు ఏ క్రీడల్లో ఆసక్తి ఉందో తెలుసుకొని వారు ఆ క్రీడల్లో రాణించేందుకు కృషి చేయడం గర్వించదగ్గ విషయం.కరస్పాండెంట్ మాధవీ లత తో పారు సిబ్బంది ఓపిగ్గా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా చేయడంతో అన్ని రంగాలు తెలుసుకునేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపిస్తున్నారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నిస్తాతులుగా కావడం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యానికి అనుగుణంగా కోచ్ లు గౌస్,బిలాల్ లు విద్యార్థులకు క్రీడలు నేర్చుకోవడానికి సహాయ పడుతున్నారు.ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించాడు.త్వరలో చండీగఢ్ రాష్ట్రంలోని హర్యానా లోని టవ్ దేవి లాల్ ఇండోర్ స్టేడియం లో జరిగేజతీయ స్థాయి తైక్వాండో పోటీలకు జీవన్ కృష్ణ ఎంపిక కావడం గర్వకారణం.విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న రవీంద్రా పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు.విద్యార్థి జీవన్ కృష్ణ విద్యతో పాటు క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అందరూ ఆశీర్వదించండి.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ కు 183 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల/నవంబరు 18:
ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఇప్పటివరకు స్వీకరించిన 4480 దరఖాస్తులలో 3918 దరఖాస్తులను పరిష్కరించామని ఇంకా పెండింగ్ లో ఉన్న నిరీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 540 దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం వచ్చిన ప్రజా ఫిర్యాదులు శనివారం లోపు పరిష్కరించేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతవారం 10 ప్రజా ఫిర్యాదులను వెబ్సైట్లో చూడలేకపోవటానికి గల కారణాలేంటిని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని స్థితిలో జిల్లా అధికారులు ఉండకూడదని స్పష్టం చేశారు. నాణ్యమైన రీతిలో సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టర్, జెసి లాగిన్ లలో రీఓపెన్ అవుతాయని ఈ విషయాన్ని అధికారులందరూ దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రెడ్రెస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎమ్ఓ కార్యాలయపు ఫిర్యాదులు కూడ పెండింగ్ లో వుండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ కూడా 98 శాతం రావాలని కలెక్టర్ సూచించారు. అధ్వానరీతిలో రెడ్రెస్ చేసిన ఆళ్లగడ్డ, పాణ్యం తాసిల్దార్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులలో 865 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

1) జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు గ్రామ వాస్తవ్యుడు ప్రభాకర్ గ్రామ పొలిమేరలో తనకు సర్వే నెం. 455/బి మరియు 105 లో భూమి ఉన్నదినీ... మ్యుటేషన్ చేసి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) బేతంచేర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామ కాపురస్తుడు వెంకటేష్ కు బీసీ కాలనీ లో 26-3-237-4 నంబర్ గల ఇంటికి కొళాయి కనెక్షన్ నిమిత్తం 10,500 రూపాయలు కట్టినప్పటికీ ఇంతవరకు కనెక్షన్ మంజూరు కాలేదని.... కొళాయి కనెక్షన్ ఇప్పించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ కి చెందిన షైక్ నూర్జహాన్ భర్త చనిపోయి సంవత్సరం అయ్యిందనీ... ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికేట్ లో మా అత్త గారి పేరు ఉందనీ... అయితే మా అత్త గారు వేరుగా వుంటున్న కారణంగా ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికేట్ లో నుండి మా అత్త గారి పేరును తొలగించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 183 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.